సాక్షి 24|7
హైదరాబాద్
గురువారం, 31-3-2016

## గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్..

# రీసెర్చ్ ఫౌండేషన్‌కు నేషనల్ అవార్డు

ఖైరతాబాద్: గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ నేషనల్ అవార్డును సొంతం చేసుకుంది. గ్లోబల్‌హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగమైన గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, ఐఐటి ఢిల్లీ సంయుక్తంగా రూపొందించిన వైద్య పరికరానికి నేషనల్ ఇన్నోవేషన్ అవార్డు -2016 ను అందజేసినట్లు గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషణ్ డైరెక్టర్ డాక్టర్ కె.ఎస్.రత్నాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 2363 ప్రతిపాదనలు రాగా అందులో జీవసాంకేతిక /వైద్య/ ఆరోగ్య ఆవిష్కరణలో భాగంగా గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, ఐఐటి ఢిల్లీ సంయుక్తంగా ఆవిష్కరించిన 'క్రిమిజనిత విషపదార్థాన్ని పరీక్షించే పరికరం' ఈ అవార్డుకు ఎంపికైందన్నారు. శరీరంలో చేరిన క్రిమిజనిత విషపదార్థం అన్ని అవయవాలను నిర్వీర్యం చేయకుండానే ప్రాథమిక దశలో గుర్తించేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీధరన్ తదితరులు..

గ్లోబల్‌హాస్పిటల్స్ మాలిక్యులార్ డయాగ్నస్టిక్ అండ్ బయో మార్కర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ శ్రీధరన్, ఢిల్లీ ఐఐటీ కెమికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శాలిని గుప్తా నేతృత్వంలో ఆరుగురు ఐఐటీ విద్యార్థులు ఇందుకు కృషి చేశారన్నారు. సృష్టి సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఆర్.ఎ.మషేల్కర్ అవార్డు అందజేశారని ఆయన వివరించారు.